01ATP16F_01ATP16F.qxd 16-06-2025 PM 10:57 Page 1


అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 17 జూన్ 2025 పేజీలు : 04


# గ్రామీణ క్రీడాకారులు అత్యున్నత స్థాయికి ఎదగాలి

## కాలవ ఫౌండేషన్‌కు అతిథుల అభినందనలు



విజేత కనేకల్లు ఆర్డిటి జట్టుకు బహుమతి అందజేస్తున్న దృశ్యం

**రాయదుర్గం జూన్ 16 ప్రభాతవార్త**

గ్రామీణ క్రీడాకారులు భవిషత్తులో అత్యున్నత స్థాయికి చేరుకొని ఈ ప్రాంతానికి పేరు ప్రాఖ్యతులు తీసుకురావాలని పలువురు వ్యక్తులు సూచించారు. కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ సారథ్యంలో రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన కే సి ఎల్ 2 క్రికెట్ లీగ్ పోటీలు సోమవారం ముగిసాయి. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదాణంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఫైనల్ విజేత జట్టుకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఆర్డిటి సంస్థ డైరెక్టర్ మాంచో ఫెర్రర్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు, స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. గ్రామీణ క్రీడాకారులోని ప్రతిభ వెలికి తీయటానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహద పడతాయని ఎంపీ అంబికా లక్ష్మినారాయణ పేర్కొన్నారు. ఓ జట్టుగా కలసిమెలిసి ఆడుతూ క్రీడా స్ఫూర్తి తో వ్యవహరించిన క్రీడాకారులందరికి అభినందనలు తెలియచేశారు. యువతను ప్రోత్సహించటంలో కాలవ ఫౌండేషన్ ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తోందన్నారు. ముఖ్యంగా యువ నాయకుడు కాలవ భరత్ కుర్రకారులను ప్రోత్సహిస్తూ... పోటీలు విజయవంతం చేయటంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. మంత్రి నారా లోకేష్ బాబు క్రీడలను ప్రోత్సాహించే ప్రత్యేక శ్రద్ధ పెట్టారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. నిర్వాహణలో కీలకపాత్ర వహించిన కాలవ భరత్ భవిష్యత్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ క్రీడాకారులు మెరుగైన ప్రతిభతో ఇండియన్ టీం లో ఆడే స్థాయికి ఎదగాలని ఆర్డిటి మాంచో ఫెర్రర్ ఆశాభావం వ్యక్త పరిచారు. ముఖ్యంగా గ్రామీణ యువతల్లో మంచి ప్రతిభ ఉన్నా తగిన ప్రోత్సహం, నిరూపించు కోటానికి తగిన వేదికల అవసరం ఎంతో ఉందన్నారు. క్రికెట్ పోటీల్లో రాయదుర్గం గెలిచిందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గెలుపు, ఓటమిని ఇరు జట్లు సమానంగా స్వీకరించాలన్నారు. 206 జట్లలో పాలు పంచుకున్న క్రీడాకారులను అభినందించారు. వెనుకపడ్డ రాయదుర్గం అభివృద్ధి కోసం ఉన్నంత శక్తితో శ్రమిస్తానన్నారు. 2029లోగా బీటిపి కి తప్పక క్రిష్ణ జలాలు తీసుకొస్తామన్నారు. రాయదుర్గం లో ఓ స్టేడియం నిర్మించాలనే సంకల్పం ఉందన్నారు. ఇందుకోసం ఆర్డిటి మాంచో పెర్రర్, ఎంపీ అంబిక లక్ష్మి నారాయణ, ఎమ్మెల్యే సురేంద్ర బాబు సహకారం అందించాలని కోరారు. రాబోయే యేడాది మరింత మెరుగైన సౌకర్యాలతో క్రికెట్ పోటీలు నిర్వహిస్తామన్నారు. 26రోజుల పాటు ఉత్సాహపూరిత వాతావరణంలో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారన్నారు. చక్కగా నిర్వహించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియచేశారు. కే సి ఎల్ 2 విజేత కనేకల్లు ఆర్డిటి జట్టు. హారాహోరి పోరులో రాయదుర్గం ఫ్రెండ్స్ 11 జట్టు పై కణేకల్లు ఆర్డిటి జట్టు విజేతగా నిలిచింది. కేసిఎల్ సీజన్2 విజేత జట్టు క్యాప్టెన్ కు కాలవ ఫౌండేషన్ తరపున నిర్వాహకులు ఎన్‌టిఆర్ ట్రోఫీతోపాటు రూ.లక్ష నగదు బహుమతి అందచేశారు. ఆర్డి టి డైరెక్టర్ మంచో పెర్రర్, ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా ట్రోఫీ అందుకొన్నారు. మెరుగైన ప్రదర్శనతో తుదివరకు పోరాడి ఓడినా రాయదుర్గం ఫ్రెండ్స్ 11 జట్టు రూ.50వేల నగదు బహుమతి అందుకొంది. మొదట బ్యాటింగ్ చేసిన ఫ్రెండ్స్ 11 జట్టు నిర్ణిత 15 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 101 పరుగులు చేసింది. 102 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కనేకల్లు జట్టు 13.4 ఓవర్లలో 4వికెట్స్ నష్టానికి లక్ష్యాన్ని చేరుకోంది. జట్టు సమిష్టికృషిని నిర్వాహకులు అభినందించారు. బెస్ట్ బౌలర్ గా సుజన్, బెస్ట్ బాట్స్ మెన్ గా వంశీ, బెస్ట్ ఫీల్డర్ గా కుళ్ళాయి బహుమతులు అందుకొన్నారు. మెన్ అఫ్ ది సిరీస్ అవార్డు వంశీకి దక్కింది. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ గిరిమల్లప్ప, లాలేప్ప, కురుబ హనుమంతు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ దానవేంద్ర, కాదలూరు మోహన్ రెడ్డి, సుదర్శన్, జనసేన మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక దృఢత్వం -మంత్రి సవిత



యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత



యోగాంధ్ర పాల్గొన్న కలెక్టర్ టి ఎస్ చేతన్



యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు విద్యార్థులు

**పెనుకొండ జూన్ 16 ప్రభాతవార్త**

యోగాతో శారీరక, మానసిక దృఢత్వం సాధిస్తామని, తద్వారా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోగలుతామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కియా కార్ల పరిశ్రమ ఆవరణంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ రోజూ గంట పాటు యోగా చేస్తూ ఆరోగ్యరమైన జీవనం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రాచీన భారతదేశం అందించిన అమూల్యమైన బహుమతి యోగా అన్నారు. సీఎం చంద్రబాబు రోల్ మోడల్ఎన్ని పనులున్నా 75 ఏళ్ల వయస్సులోనూ సీఎం చంద్రబాబునాయుడు ప్రతి రోజూ యోగా చేస్తారని మంత్రి సవిత వెల్లడించారు. యోగాతో ఆ వయస్సులోనూ యువకుడి మాదిరిగా రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేయగలుగుతున్నారన్నారు. విశాఖలో 5 లక్షల మందితో యోగాఈనెల 21 న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో నిర్వహించడానికి సీఎం చంద్రబాబు అన్ని చర్యలూ తీసుకున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగా నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేశారన్నారు. . కార్యక్రమంలో పీఎం నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు, పలువురు మంత్రులు, అధికారులు పాల్గొనబోతున్నారని తెలిపారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా మే 21 నుంచి యోగా మాసం నిర్వహిస్తున్నామని, అన్ని నియోజక వర్గాలు, మండల కేంద్రాల్లో యోగాభ్యాసం చేయిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కియా కంపెనీ సీఈవో కప్ డోంగ్లి, లీగల్ అడ్వైజర్ యాంగ్లీమా, కంపెనీ ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాబు గారు ఒక 30 రోజులు మమ్మల్ని ఫ్రీగా వదిలేయండి ఎవరు ఏం మాట్లాడతారో చూస్తాం

**- మాజీ మంత్రి పేర్ని నాని, మాజీ ఎమ్మెల్యేలు దేవినేని అవినాష్, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిలపై జె.సి ప్రభాకర్‌రెడ్డి ఫైర్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జె.సి

**తాడిపత్రిటౌన్, జూన్ 16 ప్రభాతవార్త**

బాబు గారు ఒక 30 రోజులు మమ్మల్ని ఫ్రీగా వదిలేయండి ఎవరేం మాట్లాడతారో చూస్తామంటూ మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మిమ్మల్ని ఇప్పుడే తంతే మీకు దిక్కు ఎవరంటూ వైసిపి నాయకులను ఉద్దేశించి ఆవేశంతో జె.సి ప్రభాకర్‌రెడ్డి ఊగిపోయారు. సోమవారం స్థానిక నివాసంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు గురించి మాట్లాడుతారా ఆయన చాలా మంచోడు అంటూ కితాబ్ ఇచ్చారు. సిఎంకు చేతకాక కాదు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చూస్తున్నాడని, లోకేష్ యాత్ర చేపడితే అడ్డుకోవడమే కాకుండా మాట్లాడకుండా మైకులు కూడా లాక్కున్న సందర్భాలను గుర్తు చేశారు. వైసిపి నేతలు మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు మీరు పుణ్యాత్ములు చంద్రబాబు సిఎం అయ్యాక రివెంజ్ అనేది లేదు ఉంటే మీ పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. వైసిపి వాళ్ళు అన్ని మాటలు మాట్లాడుతుంటే టిడిపి వాళ్ళు ఏమి చేస్తున్నారన్నారు. దేవినేని అవినాష్ నువ్వు గాలి వస్తే పోయేలా ఉన్నావ్ నువ్వు కూడా మాట్లాడతావా అంటూ దేవినేని అవినాష్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన భార్యపై 10 కేసులు కోడలిపై రెండు కేసులు కొడుకుపై ఎన్నో కేసులు వున్నాయని వాటికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీలను చూపిస్తూ పేర్ని నాని నీ భార్యను ఎవరు బండ బూతులు తిట్టలేదు నా భార్యను ఏం తిట్టారో నాకు తెలుసు ఆ బాధ నాకు వుంది నీకేం తెలుసు అంటూ ప్రశ్నించారు. వైసిపికి జనం వస్తున్నారు అంటున్నారు దమ్ముంటే తాడిపత్రికి రమ్మనండి చూద్దాం అంటూ సవాల్ విసిరారు. స్టేలు కోర్టు స్టేలు వున్నాయి అంటున్నారు మేము కూడా సుప్రీంకోర్టుకు వెళ్ళాము అప్పుడు స్టేలు ఏమయ్యాయని జె.సి పేర్కొన్నారు.

# పరిష్కారవేదికకు సమస్యల వెల్లువ

**- వినతుల పరిష్కారంలో చిత్తశుద్ధి చూపండి.. - బదిలీ అయిన అధికారులు వెంటనే విధుల్లో చేరండి.. - కలెక్టర్ డా. వినోద్ కుమార్**





ప్రజాసమస్యలను సావధానంగా వింటున్న కలెక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, పరిష్కారవేదికకు హాజరైన జిల్లా స్థాయి అధికారులు



యాడికి మండల దీర్ఘకాలిక సమస్యలను వివరిస్తున్న జనసేన నేతలు

**యాడికి(తాడిపత్రి), జూన్ 16, ప్రభాతవార్త:**

స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి సమస్యలు వెల్లువెత్తాయి. యాడికిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన తక్కువ వ్యవధిలోనే ప్రజలు ఈ స్థాయిలో స్పందించడం విశేషం. జిల్లా స్థాయిలో పీజీఆర్ఎస్ ఏర్పాటు చేసినప్పటికీ కేవలం యాడికి మండలం నుంచే ఎక్కువ శాతం ఫిర్యాదులు రావడం, కలెక్టర్ వేదిక దిగేవరకు ఫిర్యాదుదారులు వరుస కట్టడం చూసి ఒక మండలం నుంచే ఇన్ని ఫిర్యాదులా అని జిల్లా స్థాయి అధికారులు చర్చించుకోవడం విశేషం. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 461 వినతులు రాగా వాటిలో 90 శాతం సమస్యలు యాడికి మండలానికి సంబంధించినవే కావడం గమనార్హం. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు తప్పనిసరిగా చిత్తశుద్ధి చూపాలని, సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులందరికీ ఇప్పటికే ప్రత్యేక శిక్షణనిచ్చి నిబంధనలను కూడా వివరించడం జరిగిందని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. వినతుల పరిష్కారానికి సంబంధించి ఆకస్మికంగా ఒక మండలాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని, గత రెండు మూడు వారాల్లో రెవెన్యూ శాఖలో తనిఖీలు చేశామని, ఇప్పుడు జిల్లా అధికారుల పరిధిలో తనిఖీలు ఉంటాయని కలెక్టర్ వివరించారు. సామాజిక పింఛన్లకు సంబంధించి వచ్చిన వినతులను సచివాలయ సిబ్బంది విశ్లేషించి పరిష్కారం చూపాలని ఆయన అన్నారు. పీజీఆర్ఎస్‌లో వినతులు ఇచ్చిన వారితో ఫోన్‌లో మాట్లాడి పరిష్కార స్థాయిని అడుగుతామని, వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన బాధ్యులపై చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. యాడికిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని, యాడికి కాలువను పూర్తి చేసి మండల రైతులకు సాగునీరు అందుబాటులోకి తేవాలని, చేనేతలకు గత ప్రభుత్వం అందించిన తరహాలో ఆర్థిక చేయూత అందించాలని సీపీఐ నాయకులు కలెక్టర్‌కు విన్నవించారు. యాడికి మండలంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా పైనా, పట్టణంలోని మురుగునీటి కాలువల శుభ్రతపైనా ప్రత్యేక దృష్టి సారించాలని, నియోజకవర్గ పరిధిలో సదరమ్ శిబిరాలు ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో బస్సు ప్రయాణ ప్రాంగణం ఏర్పాటు చేయాలని, ఇంటర్, డిగ్రీ విద్యార్థుల కోసం ప్రభుత్వ కళాశాలలను ఏర్పాటు చేయాలని, నైపుణ్యమున్న క్రీడాకారులున్న యాడికి మండలంలో ఆట స్థలాల కొరత వేదిస్తోందని, ఇలాంటి దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జనసేన నేతలు కలెక్టర్‌ను కోరారు. రెవెన్యూ, విద్యుత్తు సమస్యలే ఎక్కువగా అధికారుల దృష్టికి రావడం విశేషం. వినతులివ్వడానికి వచ్చిన బాధితులు ఉన్నతాధికారుల వేదికను చుట్టిముట్టినప్పుడు వారిని నియంత్రించడానికి పోలీసులు రావాలంటూ కలెక్టర్ పలుసార్లు పిలిచినా సరైన స్పందన లేకపోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ శివనారాయణ్ శర్మ, డీఆర్వో మలోల, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, రామ్మోహన్, గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బదిలీల్లో రోజు రోజుకు వెలుగు చూస్తున్న టీచర్ల అక్రమాలు...!

**- ఇప్పటికే వరుస కథనాలతో అక్రమాలను వెలుగులోకి తెచ్చిన వార్త**

**- వార్త యాజమాన్యంకు అభినందనలు తెలియజేస్తున్న బాధిత టీచర్లు**



**అనంతపురం న్యూటౌన్, జూన్ 16 ప్రభాతవార్త**

తాజాగా జరిగిన బదిలీల్లో టీచర్ల అక్రమాలు రోజు రోజుకు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే వరుస కథనాలతో వార్త సంస్థ అక్రమాలకు వెలుగులోకి తీసుకువచ్చింది. దీంతో అక్రమార్కుల వలన నష్టపోయిన టీచర్లు వార్త సంస్థ యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన టీచర్ల బదిలీలు సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు ముగిశాయి. వెబ్ కౌన్సిలింగ్ ద్వారా జరిగిన స్కూల్ అసిస్టెంట్ బదిలీల్లోనూ, మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా జరిగిన ఎస్జీటీ టీచర్ల బదిలీల్లో పలువురు టీచర్లు దగ్గర స్థానాలు కోసం అక్రమాలకు తెరలేపారు. ఇప్పటికే వరుస కథనాలతో వార్త తెలుగు జాతీయ దినపత్రిక పలువురు టీచర్ల అక్రమాలకు ఆధారాలతో సహా వెలుగులోకి తీసుకువచ్చింది. అవే కాకుండా మరి కొన్ని అక్రమాలకు కూడా వార్త దృష్టికి వచ్చాయి. అందులో ఉరవకొండ గర్ల్స్ హైస్కూల్లో పీడీగా పనిచేస్తున్న లతా స్పౌజ్ వినియోగించి అనంతపురం సమీపంలోని కెకె కాలనీ పాఠశాలకు ఆప్షన్ ఇచ్చి బదిలీ అయ్యారు. ఆమె భర్త కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్నారు. స్పౌజ్ పాయింట్ పెట్టుకున్నప్పుడు కర్నూల్‌కు దగ్గర ఉన్న గుత్తి లేదా గుంతకల్లు మండలంకు ఆప్షన్ పెట్టుకోవాలి. కానీ ఏకంగా జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యి స్పౌజ్‌ను దుర్వినియోగం చేశారు. అలాగే ఎస్జీటీ టీచర్ డి.సునంద స్పౌజ్ వినియోగించి గోరంట్ల మండలానికి బదిలీ అయ్యారు. ఆమె భర్త చిలమత్తూరు మండలం సోమగట్ట జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్ (పిఎస్)గా పనిచేస్తున్నారు. చిలమత్తూరు మండలంతోనే ఖాళీ ఉన్నప్పటికీ గోరంట్ల మండలానికి బదిలీ అయ్యి స్పౌజ్‌ను దుర్వినియోగం చేశారు. అలాగే ఎస్జీటీ టీచర్ పద్మజ స్పౌజ్ వినియోగించి సి.కె.పల్లి మండల కేంద్రంలో ఎంపీపీఎస్‌కు ఆప్షన్ ఇచ్చి బదిలీ అయ్యారు. కానీ ఆమె భర్త బిల్లే శంకరయ్య ధర్మవరం పట్టణం సంజయ్ నగర్‌లో మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో పనిచేస్తున్నారు. స్పౌజ్ వినియోగించినప్పుడు ధర్మవరం మండలానికి లేదా చుట్టు పక్కల మండలాలకు ఆప్షన్ ఇచ్చుకోవాలి. కానీ వీరి నెంబర్ వచ్చినప్పుడు ధర్మవరం పట్టణంలో చాలా ఖాళీలున్నాయి. అయినా కూడా సి.కె.పల్లికి ఆప్షన్ ఇచ్చి బదిలీ అయ్యి స్పౌజ్‌ను దుర్వినియోగం చేశారు. జి.సుధాకర్ (ఎస్‌ఏఈ 1018448) స్పౌజ్ వినియోగించి ధర్మవరం మండలం పోతుకుంట జెడ్పీహెచ్ఎస్‌కు ఆప్షన్ ఇచ్చి బదిలీ అయ్యారు. ఆయన భార్య ఎంఈవోగా కర్నూల్ జిల్లా ప్యాపిలి మండలంలో పనిచేస్తుంది. స్పౌజ్ పాయింట్లు పెట్టుకున్నప్పుడు ప్యాపిలికి దగ్గర్లో ఉన్న మండలాలకు ఆప్షన్ ఇవ్వాలి. కానీ ధర్మవరం మండలం పోతుకుంట జెడ్పీహెచ్ఎస్‌కు ఆప్షన్ ఇచ్చి స్పౌజ్‌ను దుర్వినియోగం చేశారు. అలాగే ఎస్జీటీ టీచర్ కె.పవన్‌కుమార్ స్పౌజ్ పాయింట్లుతో ధర్మవరం మండలం నాగలూరు ఎంపీపీఎస్‌కు ఆప్షన్ ఇచ్చి బదిలీ అయ్యారు. ఆయన భార్య ఎస్జీటీ టీచర్ కె.నర్మద పెద్దపప్పూరులో పనిచేస్తున్నారు. స్పౌజ్ పనిచేసే పెద్దపప్పూరులో ఖాళీలు ఉన్నప్పటికీ నాగలూరు ఎంపీపీఎస్‌కు ఆప్షన్ ఇచ్చి బదిలీ అయ్యి స్పౌజ్‌ను దుర్వినియోగం చేశారు. ఇలాంటి అక్రమాలు రోజు రోజు వెలుగులోకి వస్తున్నాయి. ఇలాంటివి ఇంకా చాలానే ఉన్నాయి. ఇలాంటి టీచర్ల ఇష్టానుసారంగా స్పౌజ్ దుర్వినియోగం చేయడం వలన వారి తర్వాత మిగతా 4 లో...

# జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఐపిఆర్‌ఓ



డిఐపిఆర్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన బాలకొండయ్య.

**అనంతపురం, జూన్ 16 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిఐపిఆర్‌ఓగా బాలకొండయ్య బాధ్యతలు స్వీకరించారు. సోమవారం నగరంలోని రైతు బజార్ వద్దనున్న డిఐపిఆర్‌ఓ కార్యాలయంలో నూతన డిఐపిఆర్‌ఓగా బాలకొండయ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ని నూతన డిఐపిఆర్‌ఓ బాల కొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన డిఐపిఆర్‌ఓకి అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ని కలిసిన వారిలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వెంకట్రమణ, ఏపిఆర్‌ఓ ప్రక్రుద్దీన్ ఉన్నారు. అనంతరం డిఐపిఆర్‌ఓ బాలకొండయ్య మాట్లాడుతూ తిరుపతి జిల్లా డిఐపిఆర్‌ఓగా పనిచేస్తూ ప్రస్తుతం సాధారణ బదిలీపై అనంతపురం జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో డిఐపిఆర్‌ఓగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని కోరారు. అంతకుముందు చిత్తూరు నందు సహాయ ప్రాజెక్టు అధికారి (ప్రచారం) విధులు నిర్వహించిన పి.వెంకట్రమణ జిల్లా పౌర సంబంధాల అధికారిగాను, శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలో ఏపిఆర్‌ఓగా విధులు నిర్వహించిన ప్రక్రుద్దీన్ అనంతపురం జిల్లాకు బదిలీ చేయడంతో వీరు అనంతపురం జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. వారికి కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.

# డిఐపిఆర్‌ఓగా పి.వేణుగోపాల్ రెడ్డి



జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందిస్తున్న డిఐపిఆర్‌ఓ వేణుగోపాల్ రెడ్డి

**పుట్టపర్తి(కల్చరల్), జూన్ 16, ప్రభాతవార్త**

సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సహాయ సంచాలకులు (డీఐపీ ఆర్వో)గా పి.వేణుగోపాల్ రెడ్డి సోమ వారం బాధ్యతలను స్వీకరించారు. అంతకు ముందుగా ఆయన జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ను మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వైయస్సార్ కడప జిల్లా లో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదిలీల్లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాకు బదిలీ అయ్యి, పుట్టపర్తిలో బాధ్యతలు స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్ చేతన్ సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియాద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. సిబ్బంది అందరూ బాధ్యతా యుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ బదిలీకి ముందు తిరుపతి, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, వైయ స్సార్ కడప జిల్లాల్లో ఆయన విధులను నిర్వర్తించారు. అలాగే సమాచార పౌర సంబంధాల శాఖ, కడప కార్యాలయం లో డివిజనల్ పిఆర్వోగా పనిచేస్తూ, శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తికి బదిలీపై వచ్చిన డి. మస్తాన్ సాహెబ్ సోమవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏ.ఈ.ఐ.ఈ రామాంజనేయులు, డివిజనల్ పిఆర్వో మస్తాన్ సాహెబ్, ఇతర సిబ్బంది ఏడికి అభినందనలు తెలియజేశారు.

## వెన్నుపోటు పుస్తకం ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

హిందూపురం టౌన్ జూన్ 16 ప్రభాతవార్త

పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త దీపిక చేతుల మీదుగా సోమవారం జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం పేరుతో వెన్నుపోటు పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిల్లనిచ్చిన మామకి, అధికారం ఇచ్చిన ప్రజలకి అందరికీ వెన్నుపోటు పొడిచాడని ఆమె అన్నారు. వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకురాలు మధుమతి రెడ్డి, బాలాజీ మనోహర్, మనోజ్ (వింటూ) వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ఆలయ వార్షికోత్సవం

హిందూపురం టౌన్ జూన్ 16 ప్రభాతవార్త



హిందూపురం పట్టణంలోని లేపాక్షి రోడ్ లో వెలసిన శ్రీ అష్టలక్ష్మి ఆలయం రెండవ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. మొదట అమ్మవారికి వివిధ అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బోయ ఓబులమ్మ మరణం టిడిపి పార్టీకి తీరని లోటు

కళ్యాణదుర్గం రూరల్ జూన్ 16 ప్రభాతవార్త



కట్టు బోయ ఓబులమ్మ పార్తివదేహానికి నివాళులు అర్పించిన ధర్మ తేజ

మండల పరిధి లోని బోరంపల్లి గ్రామానికి చెందిన కట్టు నారాయణ స్వామి తల్లి కట్టు బోయ ఓబుళమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆది వారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. ఈ విషయం బోరంపల్లి గ్రామంలోనీ టిడిపి నాయకులు ఎమ్మెల్యే సురేంద్రబాబుకి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే సురేంద్ర బాబు అయన ఆదేశాల మేరకు స్థానిక సీనియర్ నాయకులతో కలిసి టిడిపి నాయకులు దేవినేని ధర్మతేజ సోమవారం రోజున ఓబుళమ్మ మృతదేహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధర్మ తేజ మాట్లాడుతూ టిడిపి పార్టీ అన్ని విధాలా తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ అధ్యక్షులు చాకలి వెంకటేష్, సీనియర్ నాయకులు బోయమారెప్ప, రంగారెడ్డి, కురుబమల్లికార్జున మల్లయ్య, గోపాల్,గంగిరెడ్డి, హరిజన మల్లికార్జున, ఎర్రిస్వామి, జయరాం, గంగాధర, నారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజినేయులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించండి

కళ్యాణదుర్గం రూరల్ జూన్ 16 ప్రభాతవార్త



ప్రజల వినతి పత్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో జి వసంత బాబు

కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో సోమవారం రోజున ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పిజిఆర్ఎస్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జీ వసంత బాబు , డివిజనల్ స్థాయి అధికారులు మరియు కార్యాలయపు సిబ్బంది పాల్గొనడమైనది. కార్యక్రమంలో భాగంగా రెవెన్యూడివిజనల్అధికారి వారు ప్రజా సమస్యలను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా డివిజన్ స్థాయి అధికారులకు మరియు మండల స్థాయి అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగినది.

## ఆగస్ట్ నెలలో గ్రామ ప్రజలకు మినరల్ వాటర్ అందించడమే నా ధ్యేయం

శెట్టూరు, జూన్ 16. ప్రభాతవార్త



టోర్నమెంట్ కు ఆర్థిక సహాయం అందించిన దాత.

యాటకల్లు పంచాయతీ మంగంపల్లి గ్రామ వాసి. అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ కుబేర్ యాదవ్. తర్వాత వార్తతో మాట్లాడుతూ. మంగంపల్లి ని మారుమూల గ్రామానికి. ఆగస్టు నెల నాలుగవ తేదీన కళ్యాణదుర్గం. శాసనసభ్యులు విలేని సురేంద్రబాబు జన్మదిన సందర్భంగా. ఎమ్మెల్యే స్ఫూర్తితో స్వగ్రామానికి. ఎమ్మెల్యే పేరు మీద ఉచిత మినరల్ తాగునీరు కేంద్రాన్ని తాను ఏర్పాటు చేస్తున్నానని. తెలియజేశారు. ఆ కేంద్రాన్ని ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే. చేత ప్రారంభం జరిపిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నిధుల కొరతతో ఆగిపోయిన పాఠశాల భవనం

### ఇరుకు గదులలో విద్యార్థులు విద్యనభ్య సించేది ఎలా ?

బ్రహ్మ సముద్రం జూన్ 16 ప్రభాతవార్త



అర్ధాంతరంగా నిలిచిపోయిన పాఠశాల భవనం దృశ్యం

మండల పరిధిలోని పిల్లల పల్లి పంచాయతీ గొంచిరెడ్డి పల్లి గ్రామము నందు పాఠశాలలో. విద్యార్థులకు గదుల కొరతతో చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇక్కడ కేవలం రెండుగదులలో 162 మంది విద్యార్థులు విద్యనభ్య సి స్తుచున్నారు .1వ తరగతి నుండి 8 తరగతి వరకు కేవలం రెండుగదులలో ఎనిమిది తరగతులకు చెందిన విద్యార్థులు విద్యను అభ్య సించేది ఎలా అసలు 8మంది ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించేది ఎలా.గతంలో నాడు నేడు కింద గత ప్రభుత్వ ఫేస్ 2 కింద పాఠ శాల భవనం మంజూరు చేశారు.కానీ సదరు భవన నిర్మాణానికి నిధుల కొరతతో అర్ధాంతగా ఆగిపోయింది .ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు పాఠాలు బోధించ దానికి చాలా ఇ బందులకు గురవుతున్నారు .కావున ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి పాఠశాల భవన నిర్మాణం నకు నిధులు మంజూరు చేయించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని గ్రామస్తులు తెలియ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధికారులు డుమ్మా

### ప్రతి సోమవారం అధికారులు డుమ్మా

### బ్రహ్మసముద్రం వైపు కన్నెత్తి చూడని కొందరు అధికారులు

బ్రహ్మసముద్రం జూన్ 16 ప్రభాతవార్త



అధికారులు లేక కాళీ కుర్చీల దృశ్యం

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిజిఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రతి సోమవారం మండల కేంద్రంలో నిర్వహించే కార్యక్రమం కు అధికారులు హాజరు కాకపోవడం విడ్డూరం ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకుందామంటే అధికారులు కరువయ్యారు ప్రతి సోమవారం అధికారులు డుమ్మా కొడుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది కొందరు అధికారులు అయితే బ్రహ్మసముద్రం వైపు కన్నెత్తి కూడా చూడరు మండల ఏపిఎం బ్రహ్మసముద్రం కు నెలకు రెండు మూడు రోజులు వచ్చి వెళ్తుండడంపై ఆగ్రహించిన ప్రజలు గతంలో ఐకెపి కార్యాలయం కు తాళం వేసి నిరసన తెలిపారు అప్పటికే మారనే అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు డుమ్మా కొట్టి ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు చర్యలేవి ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల స్థాయి అధికారులపై చర్యలు తీసుకుంటారా వేచి చూడాలి.

## మండల వ్యవసాయాధికారిగా మహేష్ బాధ్యతలు స్వీకరణ

కంబదూరు, జూన్ 16, ప్రభాతవార్త



బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

కంబదూరు మండల నూతన వ్యవసాయాధికారి గా మహేష్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతకు మునుపు ఇక్కడ వ్యవసాయాధికారి గా పనిచేస్తున్న జాఫర్ అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం ఏఓ గా బదిలీ పై వెళ్ళారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలను స్వీకరించిన నూతన ఏఓ మహేష్ మాట్లాడుతూ మండల ప్రజలకు, రైతులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ పనిచేస్తానని తెలియజేశారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మూర్ఛ వ్యాధితో ఉపాధి హామీ కూలి మృతి

బ్రహ్మసముద్రం జూన్ 16 ప్రభాతవార్త



మృతి చెందిన హరిజన మల్లేష్ ఫైల్ ఫోటో

మండలం పరిధిలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన హరిజన మల్లేష్ 38 సోమవారం ఉపాధి హామీ పనులు చేస్తుండగా మూర్ఛ వ్యాధి ఫిట్స్ వచ్చి పడిపోవడంతో తోటి కూలీలు హుటాహుటిన రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్లు హరిజన మల్లేష్ మృతి చెందినట్లు ధ్రువీకరించారు ఇతనికి ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు ఉపాధి హామీ పథకంలో ఇన్సూరెన్స్ చేయిస్తే ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్న ప్రభుత్వానిబంధనలను ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఉపాధి హామీ కూలీకి ఇన్సూరెన్స్ అందకుండా పోయింది ఇప్పటికైనా అధికారులు ఉపాధి హామీ కూలీలకు ఇన్సూరెన్స్ చేయిస్తారా వేచి చూడాలి.

## పలు గ్రామాలలో గొర్రెలకు డీ వార్మింగ్

బ్రహ్మ సముద్రం జూన్ 16 ప్రభాతవార్త



డి వార్మింగ్ మందు వేస్తున్న దృశ్యం

మండల పరిధి లోని గోవిందయ్య దొడ్డి. చెలిమే పల్లి. బొమ్మగాని పల్లి గ్రామాల యందు గొర్రెలకు డీ వార్మింగ్ మందును పశు వైద్య సిబ్బంది వేయడం జరిగిందనీ పశువైద్యాధికారి నవీన్ కుమార్ తెలియ చేశారు.

## అమరాపురం టిడిపి కన్వీనర్ పదవికి తీవ్ర పోటి!

### స్థానిక ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీలు ప్రత్యేక సమావేశం

అమరాపురం జూన్ 16 ప్రభాతవార్త

అమరాపురం మండలంలోని 11 గ్రామపంచాయతీ లోని ముఖ్య నాయకులతో సోమవారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామిలు ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించినట్లు సమాచారం. ముఖ్యంగా పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణలో భాగంగా మండల కన్వీనర్, ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జ్ తదితర పదవుల ఎంపిక కోసం అన్వేషణ చేపట్టగా భారీ స్థాయిలో నాయకులు పదవుల కోసం పోటీపడినట్లు వినికిడి. టిడిపి మండల కన్వీనర్ పదవి కోసం ప్రస్తుతం కన్వీనర్ గా ఉన్న గణేష్ తో పాటు మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, నాగోనపల్లి మంజునాథ్, వి అగ్రహారం నవీన్ కుమార్ ,కనకనపల్లి మంజు తారక్, దేవగానపల్లి మంజు యాదవ్, జిటి అనిల్ కుమార్, మద్దనకుంట వివిఎన్ రవి ప్రకాష్, మద్దనకుంట ఈరలింగప్ప, అమరాపురం ధనుంజయ, గూనేహళ్లి శ్రీరామప్ప, డీలర్ తిప్పేస్వామి, వలస నిరంజన్ తదితరులు కన్వీనర్ పదవికి పోటీ పడినట్లు సమాచారం. అదేవిధంగా మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పదవికి కూడా పోటీ తీవ్రంగా కోటి నెలకొన్నట్లు ఇందులో గౌడనకుంటఎన్ వి నాగేశ్వర్, శివరం రమేష్, శివరం సీతారామప్ప, గొల్లమారనపల్లి అమరాపురం నాగరాజు, చన్నప్ప, ఉప్పార్లపల్లి శివకుమార్, కెంకెరనింగే గౌడ్, అగ్రహారం సిద్దేశ్వర గౌడ్, నిరంజన్ తదితరులు పోటీపడినట్లు సమాచారం. దీనిపై పార్టీలో నాయకుల పనితీరు మరియు వివిధ అంశాలను పార్టీ అబ్జర్వర్లు, స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు ముఖ్య నాయకులు పరిశీలించి త్వరలో ఎంపిక కార్యక్రమం ఉంటుందని తెలియ చేశారు. గ్రామపంచాయతీల వారిగా సమీక్షను నిర్వహించారు. గ్రామపంచాయతీలో ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పుల్లికుంట గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానిక నాయకులు నాగరాజు, రాజు తదితరులు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీల దృష్టికి తీసుకెళ్లడంతో నాలుగు నెలలోపు మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు.

## ఎన్నికల పరిశీలకునిగా టిడిపి కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు

చిలమత్తూరు, జూన్ 16 ప్రభాతవార్త



టిడిపి కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు

తెలుగుదేశం పార్టీ చిలమత్తూరు మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులును మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం తెదేపా అనుబంధ విభాగాల కమిటీల ఎన్నికల పరిశీలకునిగా నియమించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాలు మేరకు మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులును ఎన్నికల పరిశీలకునిగా నియమించారు.

## వైభవంగా శ్రీ అచలేశ్వర ప్రతిష్ట

### ఐదున్నర అడుగుల ఎత్తయిన శివలింగం

హిందూపురం జూన్ 16 ప్రభాతవార్త



అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఉన్న శ్రీ అచలేశ్వర ఆశ్రమంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయంలో శ్రీ అచలేశ్వర లింగ ప్రతిష్టాపన వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. పట్టణంలోనే అత్యంత ఎత్తైన ఐదున్నర అడుగుల శివలింగాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం విశేషం. ఆలయ కమిటీ అధ్యక్షులు గురూజీ గురురాజు, పార్వతి తో పాటు తులసి, నడిఅప్పన్ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెల్లవారుజాము నుంచి విశేష పంచామృతాభిషేకాలు జరిగాయి. తమిళనాడు సేలం నుంచి వచ్చిన పూజారి కుమార్ పూజా కైంకర్యాలు నిర్వహించారు. 26 సెంట్లు స్థలంలో నిర్మిస్తున్న ఈ ఆలయం టీచర్స్ కాలనీ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అదేవిధంగా ఉపాలయాల్లో విగ్రహ ప్రతిష్టలు కూడా నిర్వహించారు. మహా మంగళ హారతి, తీర్థప్రసాదాలు వితరణ చేశారు ఈ కార్యక్రమంలో హెచ్. సత్యనారాయణ, జిటి శ్రీనివాసులు, హేమ, రైల్వే సత్యనారాయణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీ అచలేశ్వరుడు

## న్యాయం జరిగేలా చూస్తాం జిల్లా ఎస్పీ

పుట్టపర్తి, జూన్ 16, ప్రభాతవార్త



ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ వి.రత్న

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందే ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారణ జరిపి తగు సమయంలో బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ఈ కార్యక్రమంలో 80 ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజల నుండి ముఖ్యంగా కుటుంబ కలహాలు, భూ సమస్యలు, సైబర్ మోసాలు, ఆస్థి పంపకాలు వంటి వాటిపై ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్ల పై అవగాహన కోసం హెల్ప్ డెస్క్..

కళ్యాణ్ దుర్గం టౌన్, జూన్ 16 ప్రభాతవార్త

ఎస్విజెఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల కళ్యాణదుర్గంలో డిగ్రీలో చేరుటకు నూతన డిగ్రీకోర్సుల సమాచారంకోసం హెల్ప్ డెస్క్ను సందర్శించాలని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఉన్న జూనియర్ కళాశాలలను ప్రిన్సిపల్ తో పాటు అధ్యాపకుల బృందం సందర్శించారు. కళ్యాణదుర్గం, బెళుగుప్ప, కంబదూర్, కుందుర్పి,బ్రహ్మసముద్రం మండలాలను సందర్శించారు. బ్రహ్మసముద్రం మండలంలోని కస్తూరిబా బాలికల కళాశాల మరియు డాక్టర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమవసతి బాలికలకళాశాలలోని ఇంటర్మీడియట్ పాసైనవిద్యార్థులకు కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో, మంచి నిపుణులైన అధ్యాపకులు చేత, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్‌లో ఆధునిక వసతులుతో ఉన్నది.. అందరూ కూడా డిగ్రీ అడ్మిషన్ తీసుకోవాలని.. ప్రస్తుతం డబుల్ మేజర్ డిగ్రీ కోర్సులు సమాచారం కళాశాలకు వచ్చి తెలుసుకోవాలని దీని కోసం హెల్ప్‌డెస్క్ ఉన్నది అని కళాశాల ప్రిన్సిపల్ డా.శి.హర్షలత సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్, షౌకత్ అలీ, సుధాకర్, గురుంమోహన్, గణేష్, రాధాకృష్ణ, చక్రవర్తి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## సప్పలమ్మ గుడిలో హుండీ చోరీ

లేపాక్షి, జూన్ 16 ప్రభాతవార్త



హుండీ చోరీకి గురైన దృశ్యం

మండలంలోని కొండూరు గ్రామంలో వెలసిన సప్పలమ్మ దేవాలయం హుండీని గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి కొండూరు గ్రామ నడిబొడ్డున వున్న సప్పలమ్మ దేవాలయానికి వేసిన తాళాలను పగలగొట్టి లోనికి ప్రవేశించి హుండీని తెరిచి దొంగతనానికి పాల్పడ్డారు. గ్రామం నడిబొడ్డున వున్న ఈ ఆలయంలో చోరీ జరగడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. హుండీలో దాదాపు 80 వేల నుండి లక్ష రూపాయల వరకు చోరీకి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల కన్వీనర్

లేపాక్షి, జూన్ 16 ప్రభాతవార్త



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కన్వీనర్

మండలంలోని కల్లూరు గ్రామంలో సోమవారం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అభిలాష్ పరిశీలించారు. మరింత నాణ్యతగా భోజనాన్ని తయారు చేయాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా కల్లూరు టిడిపి నాయకులతో సమావేశమై పార్టీ అభివృద్ధికి మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. తల్లికి వందనం పథకాలపై పలువురిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామాంజినమ్మ, మాజీ సర్పంచులు నరసింహమూర్తి, నరసింహప్ప, టిడిపి నాయకులు కదిరిప్ప, మగ్గము మూర్తి, వెంకటేష్, వేణుగోపాల్, కృష్ణమూర్తి, నరేష్, రమేష్, సురేష్, మూర్తి, వి.రమేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### -'వికసిత్ భారత్ సంకల్ప సభ'లో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

### -హాజరైన మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, సందిరెడ్డి శ్రీనివాసులు

ఉరవకొండ, జూన్ 16 ప్రభాతవార్త



వికసిత్ భారత్ సంకల్ప సభలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో సోమవారం సాయంత్రం 'బీజేపీ వికసిత్ భారత్ సంకల్ప సభ' పార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ ఆచారి అధ్యక్షతన జరుగగా ఆయనతోపాటు రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అమూల్యమైన మార్పులు సంభవించాయన్నారు. శుచిత్వ భారతం, అత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా, ఉజ్వలా, జనధన్, అయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్, మేకిన్ ఇండియా, స్కిల్ ఇండియా, గరీబ్ అన్న కళ్యాణ్ యోజన, ముద్ర యోజన, విశ్వకర్మ యోజన లాంటి అనేక కీలకమైన పథకాల అమలు ద్వారా కోట్లాది మంది ప్రజలకు మేలు జరిగిందన్నారు. ప్రతి కార్యకర్త దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కేంద్రం చొరవతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార ్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాదినేని లక్ష్మినారాయణ, బీజేవైఎం రాష్ట్ర నాయకులు రమేష్, పార్టీ నాయకులు మాలపాటి హరి, సిద్దప్ప, బాలకృష్ణ, నిరంజన్ గుప్త, వెంకటేష్, వన్నప్ప, మహిళా విభాగం నాయకులు మాలపాటి నాగమణి, అంజలి తదితరులు పాల్గొన్నారు.



హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

## కమిషనర్‌ను కలిసిన వైసిపి నాయకులు



కమిషనర్ ను సన్మానిస్తున్న వైసిపి నాయకులు.

హిందూపురం టౌన్ జూన్ 16 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ మల్లికార్జున ను సోమవారం వైఎస్ఆర్సిపి నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, వైసిపి నాయకులు నాగరాజు, కౌన్సిలర్ నాగేంద్ర, తదితరులు కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హిందూపురం పట్టణఅభివృద్ధికి కృషిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబురెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

హిందూపురం టౌన్ జూన్ 16 ప్రభాతవార్త



బాబురెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వైసిపి నాయకులు.

వైఎన్ఆర్సిపి సీనియర్ నాయకుడు చల్లపల్లి బాబు రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణురెడ్డి అన్నారు. సోమవారం హిందూపురం పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో బాబు రెడ్డి సంతాప సభ నిర్వహించారు బాబు రెడ్డి చిత్రపటానికి వైసీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబు రెడ్డి పార్టీకి అందించిన సేవలను గుర్తుచేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి.

### పరిటాల శ్రీరామ్‌ను కోరిన ధర్మవరం మున్సిపల్ కార్మికులు.

ధర్మవరం, జూన్ 16(ప్రభాతవార్త)



పరిటాల శ్రీరామ్ కు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ పారిశుద్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ కు కార్మికులు సోమవారం వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీలో అనేక సంవత్సరాలుగా సమస్యలు పరిష్కరించాలని విన్నవించిన పరిష్కారం కాలేదని ఇంజనీరింగ్ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు బొగ్గునాగరాజు, పారిశుద్యకార్మికసంఘం పట్టణ అధ్యక్షుడు బాబులు పరిటాలశ్రీరామ్కు విన్నవించారు. సుప్రీం కోర్టు తీర్పుప్రకారం సమమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆప్కాస్ విదానాన్ని రద్దు చేస్తే కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, ఉద్యోగభద్రత కల్పించాలని తదితర డిమాం డ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పరిటాలశ్రీరామ్ ను కలిసిన వారిలో ఇంజనీరింగ్ జిల్లా నాయకులు అనిల్, పట్టణ సెక్రటరీ జయకృష్ణ, ఉపాధ్యక్షుడు పెద్దన్న,నాయకులు కాటమయ్య దస్తగిరి, ఓబుళేశు,చెన్నకేశవులుఉన్నారు.

## టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకుడిగా జడ్పిటిసి

అగళి జూన్ 16 ప్రభాతవార్త

అగళి మండల జడ్పిటిసి ఉమేష్ ను తెలుగుదేశం పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ అతని పనితీరును గుర్తించి హిందూపురం రూరల్ మండలానికి తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా నియమించారు తెలుగుదేశం పార్టీ నన్ను గుర్తించి పరిశీలకునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా జడ్పిటిసి ఉమేష్ అన్నారు.

# కార్యాలయం ఉన్నా...సౌకర్యాలు సున్నా...!

## పేరుకే డివిజన్ అధికారి కార్యాలయం...! సమావేశాల సమయంలో మరుగుదొడ్లు లేక ఇబ్బందుల్లో మహిళా సిబ్బంది...! అద్దె భవనాల కన్నా అనుమతి ఇవ్వండని వేడుకుంటున్న ఆ శాఖ అధికారులు...!

ధర్మవరం, జూన్ 16 (ప్రభాతవార్త)

ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా ప్రభుత్వ సిబ్బంది విధులు నిర్వహించాలంటే ప్రాథమిక అవసరాలైన మరుగు దొడ్లు, తాగునీరు, విద్యుత్తు, తగినంత స్థలం వంటి సౌకర్యాలు తప్పకుండా ఏర్పాటు చేస్తుంది ప్రభుత్వం. అయితే కొన్ని శాఖల అధికారులకు ప్రభుత్వ ఉన్నతాధికార యంత్రాంగం ప్రోత్బలం గానీ, పాలకుల ప్రోత్సాహం అంతంతమాత్రంగానే ఉంటుంది. సరిగ్గా ఇదే కోవలోకి వస్తుంది బీసీ వెల్ఫేర్ విభాగం. ముఖ్యంగా ధర్మవరం డివిజన్ స్థాయి అధికారి కార్యాలయం ధర్మవరంలో నిర్వహిస్తున్నప్పటికీ చాలా కాలంగా అద్దె భవనాల్లో నిర్వహిస్తూ వచ్చారు.


సమస్య తెలుపుతున్న అధికారి వెంకటేశ్వర్లు.


ఒకే గదిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది


ధర్మవరం డివిజన్ కార్యాలయం.

గతంలో పాలకులను సొంత భవనం కేటాయించాలని ఆ శాఖ అధికారులు కోరడంతో ఉన్నఫలంగా తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలోని ఓ గదిని కేటాయించడం జరిగిందని అయితే ధర్మవరం డివిజన్ స్థాయిలో బిసి ప్రభుత్వ వసతి గృహాలకు సంబం ధించి దాదాపు 13 మంది వార్డెన్లు డివిజన్ స్థాయి అధికారి కార్యాలయ సిబ్బందితో పాటు దాదాపు 20 మందికి పైగా ఈ కార్యాలయానికి కార్యక్రమా ల నిమిత్తం రావాల్సి ఉంటుందని, అంతేకాకుండా ఉన్నతాధికారికి డివిజన్ స్థాయి ప్రధాన కార్యాలయంలో ఎటువంటి వసతులు లేకుండా ఓ గదిని కేటాయించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ శాఖ సిబ్బంది పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి, పాలకుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వెలుబుచ్చుతున్నారు. ధర్మవరం డివిజన్లో బీసీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 13 ప్రభుత్వ వసతి గృహాలు నిర్వహి స్తుండగా 13 మంది హాస్టల్ వార్డెన్ లతోపాటు ప్రధాన కార్యాలయ సిబ్బంది తో కలుపుకొని సమావేశం నిర్వహించాలంటే పెద్ద సమస్యగా మారిందని, అందులోనూ 13 మంది హాస్టల్ వార్డెన్లలో దాదాపు 5 మందికి పైగా మహిళ వార్డెన్లు నెలకు ఒక మారు డివిజన్ కార్యాలయానికి సమావేశం నిమిత్తం హాజరు కావాల్సి ఉంటుందని ఇలాంటి సమావేశాలు నిర్వహించిన సందర్భ ంలో మహిళా సిబ్బందితో పాటు అధికా రులు కూడా కనీసమోలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని ఆవేదన చెందుతున్నారు. ఉన్నత అధికారుల దృష్టికి సమస్యను పలుమార్లు తెలపడం జరిగిందని అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. కనీసం అద్దె భవనాల్లో తమ కార్యాలయం నిర్వహించుకోవడానికి అనుమతి ఇచ్చిన కూడా తమ సమస్య కొంతవరకు తీరుతుందని బీసీ వెల్ఫేర్ కార్యాల య సిబ్బంది, వార్డెన్లు మొరపెట్టుకుం టున్నారు. స్థానిక కూటమి ప్రభుత్వ మంత్రుల దృష్టికి సమాచారం తీసుకువెళ్లడం జరిగిందని సమయం చూసి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఏ ఎస్ డబ్ల్యూ ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యాలయ సిబ్బంది ఇబ్బందులను గుర్తించి ఏదో ఒక దారి చూపాలని వేడుకుంటున్నారు.

# పిజిఆర్ఎస్‌కు వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

## - జిల్లా ఎస్పి పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 16 ప్రభాతవార్త

ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లకు పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పి పి.జగదీష్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పి పి.జగదీష్ సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి 97 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం చూపారు. కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, భూ ఆస్థి వివాదాలు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు.

వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను ఎస్పి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పితో పాటు మహిళా విభాగం డిఎస్పి మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.


అర్జీదారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జగదీష

# జిల్లా ఎస్పి చేతుల మీదుగా రూ.4.33 లక్షల చెక్కు అందజేత

## - పదవీ విరమణ పొందిన మహిళా హోంగార్డు కృష్ణవేణికు ఆర్థిక సాయం

## - ఒకరోజు గౌరవ వేతనం మొత్తాన్ని అందచేసిన జిల్లా హోంగార్డులను అభినందించిన జిల్లా ఎస్పి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 16 ప్రభాతవార్త

పదవీ విరమణ పొందిన మహిళా హోంగార్డు కృష్ణవేణికి జిల్లా ఎస్పి పి.జగదీష్ తన చేతుల మీదుగా సోమవారం 4,33,200 రూపాయల చెక్కును జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబర్‌లో అందచేశారు. కృష్ణవేణి హోంగార్డుగా ఇటీవల పదవీ విరమణ పొందారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని హోంగార్డుల వేతనం నుండి ఈ మొత్తాన్ని సేకరించి చెక్కు రూపంలో అందించారు. ఒకరోజు వేతనం ద్వారా ఈ మొత్తాన్ని కృష్ణవేణికి అందించేందుకు సహకరించిన జిల్లా హోంగార్డులను జిల్లా ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు పవన్‌కుమార్, రాముడు, ఆర్ఎస్ఐ జాఫర్, తదితరులు పాల్గొన్నారు.


హోంగార్డు కృష్ణవేణికి చెక్కు అందచేస్తున్న జిల్లా ఎస్పి జగదీష్

# అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

## ఇసుక రీచ్ నిర్వాహకులు నిబంధనలు అతిక్రమిస్తే రిచ్ క్యాన్సిల్ అనంతపురం రూరల్ డిఎస్పి టి వెంకటేశులు

శింగనమల జూన్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అనంతపురం రూరల్ డిఎస్పి టి వెంకటేశులు హెచ్చరిం చారు. ఆయన సోమవారం మండల పరిధిలోని ఇసుక రీచ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండల పరిధిలోని తరిమెల గ్రామంలో శ్రీదేవి. ఆదినారాయణ రెడ్డి. సూర్యనారాయణ. అనే ముగ్గురు వ్యక్తుల పేరు మీద ఇసుక రీచ్ లు ప్రభుత్వం మంజూరు చేసిందని. రీచ్ నుండి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించవచ్చుని. కచ్చితంగా సమయపాలన పాటించాలని. నదీ పరివాహ ప్రాంతంలో ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక తరలించే వాహనాలకు కచ్చితంగా నెంబర్ ప్లేట్. డ్రైవర్ కి లైసెన్స్. ఇసుక పర్మిట్ రసీదు కచ్చితంగా ఉండాలని నిబంధనలు పాటించకుండా ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చరించారు. అనంతరం డి.ఎస్.పి కల్లుమడి. నిదనవాడ. సలకం చెరువు. చీలేపల్లి. శోధన పల్లి. పోతురాజు కాలువ. పెరవలి. గ్రామాలలోని నదీ పరివాహ ప్రాంతాలను తనిఖీ చేశారు.


ఇసుక రీచ్ ను పరిశీలిస్తున్న డి.ఎస్.పి వెంకటేశులు

# ఒత్తిడి లేని విద్యను అందించినప్పుడే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## అంగన్‌వాడి కేంద్రాల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

పామిడి, జూన్ 16 ప్రభాతవార్త

విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించినప్పుడే వారికి ఉజ్వల భవిష్యత్తు సిద్దిస్తుందని అంగన్‌వాడి కార్యకర్తలు భారతి, త్రివేణి పేర్కొన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో ఐదేళ్ళు విద్యాబుద్దులు నేర్చుకున్న చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్న నేపద్యంలో పట్టణంలోని 4వ అంగన్‌వాడి కేంద్రం, తగ్గదేవాలయం అంగన్‌వాడి కేంద్రంలో సోమవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడి కార్యకర్తలు భారతి, త్రివేణి మాట్లాడుతూ సాంప్రదాయ విలువలను పరిరక్షించటానికి విద్యార్థులకు బాల్యం దశలోనే విలువలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యం అంటూ వారంతా విద్యలో రానిస్తూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. 4వ అంగన్‌వాడి కేంద్రం నుండి 6 మంది, తగ్గదేవాలయం అంగన్‌వాడి కేంద్రం నుండి 5 మంది చిన్నారులు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందుకోవటంతో వారి మాతృ మూర్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆయా అంగన్‌వాడి కేంద్రాల 11 మంది చిన్నారులను అంగన్‌వాడి కార్యకర్తలు భారతి, త్రివేణి 1వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు.


అంగన్‌వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ పట్టాలను అందుకున్న చిన్నారులు

# వడ్డెర సామాజికవర్గ అభ్యున్నతి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - 80 లక్షలతో ఓడిసిలో కమ్యూనిటీ భవనం నిర్మాణం - ఎంపీ బికే పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఓబుళదేవరచెరువు, జూన్ 16, ప్రభాతవార్త :

వడ్డెర్ల సామాజిక వర్గ అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రూ 80 లక్షలతో కమ్యూనిటి భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీ బికే పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు తెలియచేశారు. మండలంలోని సున్నంపల్లి పంచాయితీలోని సర్వేనెంబర్ 785-1లో ఒక ఎకరా విస్తీర్ణంలో వడ్డెర కమ్యూనిటీ భవనం నిర్మించడానికి సోమవారం మాజీ మంత్రి పల్లె రఘునా థరెడ్డితో కలసి ఎంపీ పార్థసారధి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంగా వడ్డెర్లకు ఇచ్చిన హామీ మేరకు స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డెర్ల ఆరాధ్యుడు వడ్డె ఓబన్న స్మారకార్థం ఒక కమ్యూనిటీ భవనం నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎంపీ నిధుల నుంచి రూ 80 లక్షలు కేటాయించామన్నారు. నాలుగు వరుసల రహదారి పక్కన అత్యంత ఖరీదైన స్థలంలో కమ్యూనిటి భవన నిర్మిస్తామన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడిసి, నల్లమాడ, అమడగూరు పెనుగొండ నియోజవకర్గంలోని గోరంట్ల మండలాల ప్రజలు శుభకార్యాలు, పెళ్లిల్లు, సమావేశాలకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఆ సామాజికవర్గంలో ఒక కమిటీ వేసి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కమ్యూనిటీ భవనం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆ సామాజిక వర్గంలో చదువుకునే ప్రతిభకల విద్యార్థులను గుర్తించి వారిని ఆదుకునే విధంగా ఒక కమిటీ వేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.


కమ్యూనిటి భవన నిర్మాణం కోసం స్థలం పరిశీలిస్తున్న ఎంపీ, మాజీ మంత్రి

**"భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి"** ఇదే సందర్భంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ 1500 కోట్లు మంజూరు చేయాలని, కార్మికులకు ఇంటి పట్టాలు ఇవ్వా లని కోరుతూ ఎంపి పార్థసారధికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు వినతి పత్రం ఇచ్చారు. వీరి వెంట తహశీల్దార్ అనంతాచారి, కన్వీనర్ జయచంద్ర, జడ్పిటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, రాయలసీమ జోనల్ 5 ఇంచార్జ్ ఎల్ఐసి నరసింహులు, రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి అంజినప్ప, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, నాయ కులు జాకీర్ అహ్మద్, రాజారెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, ఇడ గుట్ట ఆంజనేయులు, మస్తానమ్మ, అంజిన్‌రెడ్డి, సాంబశి వారెడ్డి, శివారెడ్డి, సుధాకర్, రామానాయుడు, భైరిశెట్టి, బోనాల రామాంజినే యులు, ఉత్తప్ప, రెడ్డెప్పరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, బూదిలి ఓబుళరెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్దికి పాటుపడండి

## - మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్‌కు ఘనసన్మానం

పామిడి, జూన్ 16 ప్రభాతవార్త

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అభివృద్దికి పాటుపడాలని టిడిపి నాయ కులు, ఫర్టిలైజర్ షాపుల అసోషియేషన్ నాయకులు మండల వ్యవ సాయ అధికారి విజయ్‌కుమార్‌ను కోరారు. పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో సోమవారం వారంతా మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్‌ను కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కత్రిమల ప్రభాక ర్‌చౌదరీ, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవకుమార్, కరూరు శివశంకర్, బొమ్మా మోహన్, తిమ్మప్ప, ప్రతాఫ్, ఫర్టిలైజర్ షాపుల అసోషియేషన్ అద్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, ఉపాద్యక్షులు రామచంద్రారెడ్డి, సభ్యులు శ్రీనివాసులు, రత్నప్రభాకర్, విష్ణు వర్ధన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, భాష్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

# నేటి నుండి వైద్య ఆరోగ్య శాఖ లో బదిలీలు

అనంతపురం వైద్యం జూన్ 16 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఉద్యోగులకు నేటి నుండి రెండు రోజులపాటు ఆన్లైన్ ద్వారా బదిలీ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ. భ్రమరాంబ దేవి తెలిపారు. అనంతపురం ఉమ్మడి జిల్లా యూనిట్‌గా తీసుకొని నూరుకుపైగా ఉన్న పిహెచ్సిలలో వివిధ విభాగాల్లో పని చేస్తూ, ఒకే ప్రాంతంలో ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న 56 మంది ఉద్యోగులను తప్పనిసరి బదిలీ చేస్తున్నామని, అలాగే 31 మంది ఉద్యోగులు ఇష్టపూర్వక అభ్యర్థన మేరకు బదిలీ కోరారని తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏపీ ఎన్జీవో, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆఫీస్ బేరర్స్ బదిలీ ప్రక్రియ లో ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్వహిస్తామని, అలాగే క్రానిక్ క్యాన్సర్, బైపాస్ సర్జరీ, న్యూరో సర్జరీ, కిడ్నీ మార్పిడి చేయించుకున్న రోగులకు బదిలీ నుండి మినహాయింపుస్తామని తెలిపారు. బదిలీ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ఎలాంటి ప్రలోభాలకు తావివ్వకుండా నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఖాళీ అయిన స్థానాలకు అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరిస్తున్నామని తెలిపారు.

# జిజిహెచ్ ఇన్చార్జ్ సూపరింటెండెంట్ గా డా. నవీన్ నియామకం

అనంతపురం వైద్యం జూన్ 16 ప్రభాతవార్త

అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఇన్చార్జి సూపరింటెండెంట్ గా అనస్తీషియా విభాగాధిపతి డాక్టర్ నవీన్‌ను నియమించారు. ఆసుపత్రి పూర్వపు సూపరింటెండెంట్ కే ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు కడప జి జి హెచ్ సుపెండెంట్ గా బదలీ అవ్వడంతో డాక్టర్ నవీన్ ఇన్చార్జిగా నియమించారు ఈ సందర్భంగా నూతన పర్యవేక్షకుడికి పలువురు డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు

# ఫిర్యాదులను పారదర్శకంగా పరిష్కరించండి : ఏంపిడిఓ భాస్కర్

శింగనమల జూన్ 16 ప్రభాతవార్త

తల్లికి వందనం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఏంపిడిఓ భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద అనర్హులుగా ప్రకటింపబడినవారి అభ్యంతరాలు/ఫిర్యాదులను స్వీకరించడానికి సచివాలయంలో ప్రత్యేక సేవలు ఏర్పాటు చేసినట్లు. ఈనెల 20వ తేదీ వరకు సచివాలయాలలో అభ్యంతరాలు/ఫిర్యాదుల స్వీకరణ ఉంటుందన్నారు సచివాలయాల్లో 1 నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు ఫిర్యాదులను అందజేయవచ్చుఅని అన్ని ఫిర్యాదులను పారదర్శకంగా మరియు సమయానుకూలంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తల్లికి వందనం పథకం కింద ఇప్పటివరకు మండల వ్యాప్తం గా5 371 అర్హులుగా నిర్ధారింపబడిన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరిగింది అన్నారు. జులై 5వ తేదీన మరొకసారి ప్రభుత్వం అర్హులై న. ఒకటవ తరగతి. మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు లబ్ధిదారుల ఖాతాలోకి నగదు ను జమ చేస్తుందని తెలిపారు.


మాట్లాడుతున్న ఏంపిడిఓ భాస్కర్

# గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తికి భరోసానిచ్చిన ఎమ్మెల్యే


టిడిపి నాయకున్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 16 ప్రభాతవార్త

ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం నగరంలోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి బోయ శంకర్, టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర నాయకుడు లక్ష్మీప్రసాద్‌లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోమవారంనపరామర్శించారు. టిడిపి వారికి అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. పార్టీకి పనిచేసిన వ్యక్తులకు పార్టీ అండదండలు ఎప్పుడూ వుంటాయని ఆయన తెలియచేశారు.

# జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ

అనంతపురం కలెక్టరేట్, జూన్ 16 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రధాన పట్టణాల్లోని అన్ని కూడళ్ళు, హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో ఆయా పోలీసులు జిల్లా ఎస్పి జగదీష్ ఆదేశాల మేరకు విస్తృతంగా సోమవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్‌లకు దూరంగా వుండాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోల్లో తరలిస్తే చర్యలు తప్పవని తెలియచేశారు. రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు. మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం వుందని కావున తల్లిదండ్రులు వారిపై నిఘా వుంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ తదితర ఉల్లంఘనలకు జరిమానాలు విధించారు.


వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

# దళితులకు భూమిపట్టాలు ఇవ్వాలని తహశీల్దార్‌కు వినతి

బుక్కరాయసముద్రం, జూన్ 16 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని బోడిగానిదొడ్డి గ్రామ పొలం నందు సర్వేనంబర్ 251 లో 48 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది, ఈ భూమిని అర్హులైన దళితకుటుంబాలకు అసైన్‌మెంట్ చట్టం కింద సాగుపరి మీషన్(డిపట్టా) ఇవ్వాలని సోమవారం తహశీల్దార్ పుణ్యవతికి వెంకటాపురం గ్రామ దళితులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ వెంకటాపురం గ్రామస్తులు మాట్లడుతూ ఈ భూమి కొందరు దౌర్జన్య పరులు కబ్జాచేశారని తహశీల్దార్‌కు వివరిం చారు. అనంతరం తహశీల్దార్ మాట్లడుతూ విచారణచేసి అర్హులైన పేదవారికి డిపట్టాలు మంజూరుచేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరికూటి కాటమయ్య, బండారు మారుతి, కుళ్ళాయప్ప, కొర్రపాడు నాగేంద్ర, నాగేంద్ర, బండారు చిన్ననాగముని, సాకే రామచంద్ర, చెదుళ్ళ నాగలింగ, నారా యణస్వామి, సాకే ఎరినాగప్ప. మల్లి పోగుల నాగేష్, మల్లి పోగుల నాగప్ప, బూసి, బాలన్న, నారాయణస్వామి, కేకేఅగ్రహారం నారాయణ స్వామి, తదితిరులు పాల్గొన్నారు.


తహశీల్దార్ పున్యవతికి వినతిపత్రం అందజేస్తున్న దళితులు

# దారిలో దొరికిన 5 తులాల బంగారు నెక్లెస్ ను పోగొట్టుకున్న చల్లా అను దీప్ కు తిరిగి ఇచ్చేసిన మహిళా ఎం.లలిత

అనంతపురం కలెక్టరేట్ జూన్ 16 ప్రభాతవార్త

అనంతపురం నివాసులు చల్లా అనుదీప్ మరియు అతని కుంటుంబ సభ్యులు సోమవారం అతని కొడుకు అక్షర బ్యాసం కొరకు మూడవ రోడ్ లోని కృష్ణ మఠం కి వెళ్లి తిరిగి ఇంటికి కృపానంద నగర్ కు ఆటో లో వస్తుండగా ఐటి మిట్ట మీద 5 తులాల నెక్లెస్ బ్యాగ్ జారి పడిపోయింది .అటుగా వెళుతున్న అనంతపురం టౌన్ నల్లప్ప రెడ్డి కాలనీ కు చెందిన లలితకి సదరు బ్యాగ్ దొరికింది, ఆమె నిజాయితీ తో అనంతపురం 2 టౌన్ పోలీస్ స్టేషన్ కి వచ్చి ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ కు ఇవ్వగా వెంటనే పోగొట్టుకున్న చల్లా అనుదీప్ పిలిపించి ఆమె చేతనే పోగొట్టుకున్న బంగారము బ్యాగును శ్రీకాంత్ అప్పగించారు. ఆమె నిజాయితీకి పోలీస్ డిపార్ట్మెంట్ మరియు చుట్టుప్రక్కల ప్రజలు సైతం అభినందించారు ,

# శింగనమల ఏఎస్ఐ గా విశ్వనాథరెడ్డి నియామకం


ఏఎస్ఐ విశ్వనాథరెడ్డిని సన్మానిస్తున్న టిడిపి నేతలు

శింగనమల జూన్ 16 ప్రభాతవార్త

శింగనమల మండల నూతన ఏ ఎస్ ఐ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథ రెడ్డి. ఈయన అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ నందుఏఎస్ఐ గా పనిచేస్తు శింగనమల ఏఎస్ఐ గా బదిలీపై రావడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నేతలు సి వెంకటేశు. మాసులు చంద్రమోహన్. బీసీ నాగేంద్ర. ఎర్రిస్వామి. ఆకులేడు నాగభూషణం. రమణ. ఆ పార్టీ నాయకులు ఆయనకు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపినారు.

# ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలపై విజిలెన్స్ అధికారుల తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

శింగనమల జూన్ 16 ప్రభాతవార్త గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలపై సోమవారం మండల కేంద్రంలోని ఏంపి డిఓ కార్యాలయంలో విజిలెన్స్ డిఎస్పి నాగభూషణ ఆధ్వర్యంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏంపిడిఓ భాస్కర్. మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బదిలీల్లో రోజు రోజుకు వెలుగు చూస్తున్న టీచర్ల అక్రమాలు...!

**(మొదటి పేజీ తరువాయి )** ఉన్న టీచర్లు మంచి స్థానాలు కోల్పోయారు. ఇలాంటి టీచర్లపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత టీచర్లు కోరుతున్నారు.

**విచారించి చర్యలు తీసుకుంటాం : డీఈవో ఎం.ప్రసాద్ బాబు**

టీచర్ల బదిలీల్లో కొందరు టీచర్లు నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదులు వచ్చాయి. అలాగే పత్రికల్లో కూడా కథనాలు వస్తున్నాయి. వీటన్నింటిపైన విచారణ చేసి బాధ్యులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఇంకా ఏ టీచర్ అయిన బదిలీల్లో నిబంధనలు ఉల్లంఘించి ఉంటే ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తే వాటిని కూడా విచారించి చర్యలు తీసుకుంటాము.

# అండగా ఉంటాం అధైర్యపడవద్దు

## - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి భరోసా

ఓబుళదేవరచెరువు, జూన్ 16, ప్రభాతవార్త : పలు కారణాలతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పరామర్శించి అండగా ఉంటామని అధైరపడవద్దుని భరోసా ఇచ్చారు. సోమవారం ఓడిసి మండలంలో పల్లె విస్తృత పర్యటన చేశారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని బిసి కాలనీలో గుండె పోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్త రహంతుల్లా(65) కుటుంబాన్ని , డయాలసిస్ వ్యాధితో బాధపడు తున్న రామాంజనేయులును పరామర్శించారు. కొంత మేర ఆర్థిక సాయం చేశారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, తుమ్మల మహబూబ్ బాష, ఎంపిటీసి శ్రీనివాసులు, శివారెడ్డి, మాజీ కోఆప్షన్ నిజాం, మండోజి ఆరీఫ్‌ఖాన్, సాదీ నాగరాజు, మీసేవ సుధాకర్, చెన్నకేశవులు, ఆంజనేయులు, షబ్బీర్, చాంద్‌బాష, శ్రీనివాసులు, అబ్లూహుసేన్ తదితరులు ఉన్నారు.

**CHANGE OF NAME**

I, KONDAMEEDARAYUDU HOTTUR (old name) D/o KONDANNA HOTUR residing at 17/1/51-A, Venugopal Nagar, Ananthapuramu, 515001, A.P. Changing my name from KONDAMEEDARAYUDU HOTTUR (old name) to KONDAMEEDA RAYUDU HOTUR (new name) . Hence forth, I am being KONDAMEEDA RAYUDU HOTUR for all transactions

**CHANGE OF NAME**

I, RAJESHWARI ANNA VENKATA (old name) W/o VENKATA RATHNAM ANNA residing at 26-308, Gandhi Bazar, Anantapur 515001, A.P. Changing my name from RAJESHWARI ANNA VENKATA (old name) to RAJESWARI VENKATA ANNA (new name). Hence forth, I am being RAJESWARI VENKATA ANNA for all transactions

# ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి జట్టుకు ఒక క్రికెట్ కిట్ అందిస్తా - ఎమ్మెల్యే

శెట్టూరు. జూన్ 16. ప్రభాతవార్త.

మండలంలోని యాటకల్లు గ్రామంలో గత 20 రోజుల నుండి. అమిలినేని మెగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ను నిర్వాహకులు భారీ ఎత్తున నిర్వహించారు ఈ టోర్నమెంట్ కు. జిల్లావ్యాప్తంగా 48 జట్లు. పాల్గొన్నాయి. సోమవారం జరిగిన తుది పోరుకు. ఐదు కళ్ళు.వర్సెస్ యాటకల్లు. విజేతగా యాటకల్లు జట్టు కప్పును కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన యాటకల్లు జట్టు. 123. పరుగులను ఐదు కళ్ళు . లక్ష్యం చేదనలో తడబడి. రెండవ బహు మతి అందుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు. విచ్చేసి క్రీడాకారు లను ప్రోత్స హించారు. గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేసి. గెలుపొందిన జట్లకు శుభాకాంక్షలు. ఎవరైనా సరే గెలుపోటములను సమా నంగా స్వీకరించి. క్రీడాస్ఫూర్తితో ఉండాలని తెలియజేశారు. యొక్క పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క జట్టుకు తన సొంత నిధులతో. క్రికెట్ కిట్. అందజే స్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఇక్కడ పోటీల్లో పాల్గొన్న ప్రతి జట్టుకు క్రికెట్ కిట్ అందిస్తానని ఎమ్మెల్యే గారు ప్రకటిం చడంతో అక్కడున్న క్రీడాకారులందరూ ఈలలు కేకలు వేస్తూ ఎమ్మెల్యేకు జేజేలు పలికారు. యాటకల్లు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తమ పాఠశాలకు సంబంధించి పలు సమస్యలను ఎమ్మెల్యే గారికి విన్నవిం చారు విద్యార్థుల సమస్యలు విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి రానున్న రెండు నెలల లోపల పాఠశాల సమస్యలన్నీ పరిష్కరిస్తానని తన సొంత నిధులు వెచ్చించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు ఈ టోర్నమె ంట్ నిర్వాహ కులు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుబేర్ యాదవ్ మాట్లా డుతూ. తమ అధినేత కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే. స్ఫూర్తితో. పెద్దలు గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ను. నిర్వహించి దిగ్విజయం చేసి



గెలుపొందిన జట్లుకు బహుమతులను ప్రధానం చేస్తున్న ఎమ్మెల్యే.

నందుకు ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలియజేశారు. గెలు పొందిన మొదటి బహు మతి గా 50వేల నగదు మరి యు ట్రోఫీ. రెండవ బహుమ తిగా 30 వేల నగదు మరియు ట్రో ఫీ. అఖిలభారత యాదవ జి ల్లా అధ్యక్షులు. కళ్యాణదుర్గం మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్. కుబేర్ యాదవ్. ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో. లక్ష్మీదేవి. వైస్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి. మండల కన్వీనర్లు. టి ఆర్ తిప్పేస్వామి. వెంకటేశులు. మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్. మాజీ ఎంపీపీ చితప్ప. నాయకులు. నగేష్. ప్రభాకర్ రెడ్డి. ఖాదర్ వలీ. డీలర్ల సంఘం అధ్యక్షుడు విరుపాక్షి. ఉపాధ్య క్షుడు వీరభద్ర. తెలుగుదేశం పార్టీ నాయకు లు.గ్రామ పెద్దలు యువకులు క్రీడాకారులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తల్లికి వందనంతో ప్రతి ఇంటా సంతోషం

## - మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు...అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి - క్యాంప్ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ - 33 మందికి 45.50 లక్షల రూపాయల వరకు సాయం - ఒక్క ఏడాదిలో 130 మందికి రూ.1.70 కోట్లు సిఎంఆర్ఎఫ్ కింద సాయం - ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 16 ప్రభాతవార్త

తల్లికి వందనం పథకం అమలుతో ప్రతి ఇంటా సంతోషం కనిపిస్తోందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 33 మంది లబ్ధిదారులకు 45.50 లక్షల రూపాయల చెక్కులు అందచేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఏడాది వ్యవధిలో 130 మందికి 1.70 కోట్ల రూపాయలు వరకు ముఖ్యమంత్రి సహా య నిధి కింద సాయం అందించామని తెలిపారు. గత ఐదేళ్లలో ఎప్పుడు ఈ విధంగా సిఎంఆర్ఎఫ్ కింద సాయం అందించలేదన్నారు. కనీసం 50 లక్షలు అందిం చిన దాఖలాలు కూడా లేవన్నారు. ప్రస్తుతం తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట ఎంతమంది పిల్లలు వున్నా అందరికీ 15 వేల రూపాయలు చొప్పున సాయమందుతోందన్నారు. ఏ ఇంట చూసినా ఆనందం కనిపిస్తో ందని దగ్గుపాటి అన్నారు. ఇంత డబ్బు వస్తుందని ఊహించలేదని అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని మంత్రి నారా లోకేష్‌కి ప్రతి ఒక్కరు కృతజ్ఞ తలు చెబుతున్నారన్నారు. గతంలో అమ్మఒడి పేరుతో ఎంతమంది పిల్లలు వుంటే అంతమందికి డబ్బు ఇస్తామని చెప్పి దారుణంగా మోసం చేశారని విమర్శించారు. మరోవైపు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్‌సి, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు వంటి హామీలు నెరవేర్చామన్నారు. అనంతపురం అర్బన్ నియో జకవర్గంలో అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డులో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో నడిమివంక ప్రొటెక్షన్ వాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రతి ఇంటికి ఒక ఎంటర్ ప్రెన్యూర్



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

వుండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని అర్బన్ నియోజకవర్గంలో త్వరలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభిస్తామన్నారు. రెండు రోజుల క్రితం ఐదు వేల మంది నిరుద్యోగులతో జాబ్ మేళా నిర్వహించి 1450 మందికి ఉద్యోగాలు కల్పించా మన్నారు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని అర్బన్ నియోజకవర్గాన్ని పూర్తిస్థా యిలో అభివృద్ధి చేసి చూపిస్తా మన్నారు. మరో పదేళ్ల పాటు అధికారంలో టిడిపినే వుంటుం దని ఏపిని ప్రపంచంలోనే నెంబర్-1గా నిలబెడుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వముతో సుపరిపాలన

## హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి

పెనుకొండ జూన్ 16 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో సుపరిపాలన అందించడం జరిగిందని హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల లో ఒక్కొక్కటిగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధితో పాటు సంక్షేమము అందిస్తున్నామన్నారు ఇప్పటికే వృద్ధులకు ఒంటరి మహిళలకు వికలాంగులకు పెన్షన్లు అందిస్తున్నామన్నారు అదేవిధంగా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరిగిందన్నారు సూపర్ సిక్స్‌లో ఆమె అ యినా తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మం దికి 13 వేల రూపాయలు చొప్పున అందించామన్నారు మరో రెండు వేల రూపాయలు పాఠశాలల అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరుగుతుం ద న్నారు. వైయస్ జగన్ పాలెంలో అభివృద్ధి కుంటుపడిందని రాష్ట్ర ఆర్థిక ంగా దివాలా తీసింది అని అయిన ప్పటికీ విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాడు అన్నా రు వైఎస్ఆర్ పాలన లో అరా చకాలకు పాల్పడిన నాయకు లు ఒక్కొక్కరు జైలుకు వెళ్తున్నా రన్నారు తప్పు చేసిన వారిని శిక్షించడం చట్టం పని అని గు ర్తు చేశారు అభివృద్ధిని ఓర్వ లేక నే వైసీపీ నాయకులు నిరా ధార మైన ఆరోపణలు చేస్తున్నా రన్నా



మాట్లాడుతున్న హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి

రు త్వరలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సహా యం అందజేయడం జరుగు తుందన్నారు అదేవిధంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల ను ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు సమా వేశంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు రొద్దం నరసింహులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి తల్లి సంతోషంగా ఉండే విధంగా మంత్రి నారా లోకేష్ తల్లికి వందనం అమలు చేసి చూపించారు

## - రూ.2 వేలు లోకేష్ జేబులోకి పోయాయంటూ వైసిపి నేతలు ఆరోపణలు చేయడం సరికాదు - వైసిపి నేతలకు దమ్ముంటే రుజువు చేయాలని లోకేష్ సవాల్ చేసినా ఇంతవరకు ఆధారాలు చూపలేదు - అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం కలెక్టరేట్, జూన్ 16 ప్రభాతవార్త

కనీసం తల్లికి, చెల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్‌రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారా యణలు ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాల యంలో ఏడిసిసి బ్యాంక్ ఛైర్మన్ కేశవరెడ్డి, ఏపి రాష్ట్ర అధికార ప్రతిని ధి ఆలం నరసానాయుడు, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గౌస్‌మొద్దీన్, ఏపి కురుబ రాష్ట్ర సాధికార సమితి సభ్యులు గంజే నాగరాజు, కురుబ నారాయ ణస్వామి, తదితరులతో కలిసి సోమవారం విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమ ందికి ఇస్తామన్న హామీని నేడు సిఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అమలు చేసి చూపించారన్నారు. దీంతో వైసిపి నేతలకు మైండ్ బ్లాక్ అయ్యే పరిస్థితికి వచ్చారన్నారు. విద్యార్థులకు 13 వేలే ఇచ్చారు, మిగిలిన 2 వేలు లోకేష్ జేబులోకి పోయాయి అని మళ్ళీ డ్రామాలా డుతున్నారన్నారు. నారా లోకేష్ 24 గంటలు సమయం ఇచ్చినా ఏ ఒక్క వైసిపి నాయకుడు ఆధారం చూపించలేకపోయారన్నారు. ఇలా తల్లికి వందనం పథకంపై కూడా బులుగు బ్యాచ్ కుట్రలు చేస్తూ విద్యార్థులకు మరింత ద్రోహం చేయడం సిగ్గుమాలిన పనేనన్నారు. మీ పాలనలో అమ్మ ఒడి కింద 13 వేలు ఇచ్చారు. అంటే 2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా, తాడేపల్లి ప్యాలెస్‌కు చేరాయా, జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే



మాట్లాడుతున్న ఎంపి, టిడిపి జిల్లా అధ్యక్షులు

ఇస్తే నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇచ్చి నిరూపించిందన్నారు. పిల్లల స్కూలు ఫీజు కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా నారా లోకేష్ తల్లికి వందనం కార్యక్రమాన్ని తల్లులకు నేరుగా అందిస్తున్నారన్నారు. ఇప్పుడు 1వ తరగతిలోనూ, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లోనూ చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం అమలు చేస్తామన్నారు. వీరు దాదాపు 11 లక్షల మంది వరకు వున్నారని వీరి డేటా అప్లోడ్ కాగానే అర్హులైన వారందరికీ డబ్బులు వేస్తామన్నారు. లబ్ధిపొందే విద్యార్థుల్లో రాష్ట్రంలో బిసిలు 29.82 లక్షల మం ది, ఎస్‌సి విద్యార్థులు 11.76 లక్షల మంది, ఎస్‌టి విద్యార్థులు 4.26 లక్షల మంది, మైనారిటీ విద్యార్థులు 66,500 మంది, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు 8.44 లక్షల మంది వున్నారన్నారు. వైసిపి హయాంలో ఈ పథకం కోసం కేవలం 5 వేల కోట్లు ఖర్చు పెడితే, కూటమి ప్రభుత్వం దాదాపు 10 వేల కోట్ల మేరా ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# 21 మందికి రూ.15 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

కళ్యాణదుర్గం, జూన్ 16 ప్రభాతవార్త :

కళ్యాణదుర్గం ప్రజా వేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేతుల మీదుగా 21 మంది లబ్ధిదారులకు రూ.20లక్షల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ పేదల అనారోగ్యాన్ని నిర్మూలించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, పేదవాడి ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకు ంతోందని అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పేద ప్రజలు తమ అనారోగ్యాలకు చికిత్సలు చేయించుకుని వివరాలు తమ కార్యాలయానికి అందజేసిన నేపథ్యంలో వాటిని పరిశీలించి అర్హులైన వారికి సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించేందుకు వీలుగా ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి పేద ల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అంద జేశారన్నారు.. ఈ కార్యక్ర మం లో సీనియర్ నాయకులు మోరే పల్లి మల్లికార్జున, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ రాజశేఖర్, శెట్టూరు కన్వీనర్ తిప్పే స్వామి, కుందుర్పి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కన్వీనర్ ధనుంజయ,రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మడకశిర అభివృద్దే ధ్యేయంగా కలిసి కట్టుగా పనిచేయాలి

## నియోజకవర్గ ముఖ్య నాయకులకు ఎమ్మెల్యే రాజు సూచన - క్యాంపు కార్యాలయంలో నాయకులతో సమీక్షా సమావేశం

మడకశిర టౌన్ జూన్ 16 ప్రభాతవార్త,

మడకశిర నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని పార్టీ నాయకులకు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు సూచించారు. మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వా మితో కలిసి ఎమ్మెల్యే నియోజకవర్గ ముఖ్యనాయకులతో సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ: మడకశిర నియోజక వర్గం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలంటే నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. పార్టీలో ఎలాంటి అంతర్గ విభేధాలున్నా వాటిని తక్షణమే నా దృష్టికి తీసుకురావాల న్నారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై ప్రతి నాయకులు, కార్యకర్తలు దృష్టి సారించాలని అన్నారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో అందరూ భాగస్వా ములు అవ్వాలన్నారు. ప్రజలకు అవసరమైన ఏ పని ఉన్నా దానిని తక్షణమే నా దృష్టికి తీసుకొస్తే, చర్చించి దానిని ముందుకు తీసుకెళ్లి ప్రజలకు సేవలందిం చడానికి ఉపకరి స్తుంది. కూటమి పాలనలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు. పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్య కర్తలు కంకణ బద్ధులై పనిచే యాలన్నారు. పార్టీ లో కష్టపడే వారికి పార్టీ తగిన గుర్తింపు నిస్తోంది అన్నారు. పార్టీ అధి ష్టానం మడకశిర అభి వృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. దాన్ని మనం సద్వినియోగం చేసుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడమే ప్రధాన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

అజెం డాగా ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందని వారు పార్టీ నాయ కులు, కార్యకర్త లకు సూచి ంచారు. తన క్యాంపు కార్యాలయం వద్దకు వచ్చిన ప్రజ లతో ఎమ్మెల్యే రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వా మిలు ముచ్చ టిం చారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పార్టీ నాయకుల సమీక్షా సమావేశంలో ఆగళి, అమరాపురం, గుడిబండ, రొళ్ల, మడకశిర మండలం, మడకశిర నగరపంచాయతీకి చెందిన నాయకులు. కార్యకర్తలు. పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలన అంతా మోసం

## వెన్నుపోటు దినానికి వచ్చిన ప్రజాధరణ చూసి టీడీపీకి భయం - వైయస్ఆర్సీపీ కేసులకు బయపడదు - వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ డా. సాకే శైలజానాథ్

శింగనమల జూన్ 16 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో సంక్షేమం లేదు. అబద్ధాలు ఫుల్ అని వైసీపీ మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజా నాథ్ ధ్వజమెత్తారు. సోమవారం శింగనమల మండల కేంద్రంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని సాకే శైలజానాథ్ వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ముందుగా బస్టాండ్ ఆవరణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,మరియు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శైలజా నాథ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ఏర్పాటు చేసిన పుస్తకావిష్కరణ సమావేశాన్ని శ్రీ రామాలయం గుడిలో పెట్టుకోవద్దని పోలీసులు ఆంక్షలు విధించడం ఏమిటని ప్రశ్నించారు. కొన్ని సంవత్సరాలుగా పార్టీలకతీతంగా గుడి ఆవరణంలో మీటింగులు ఏర్పా టు చేసుకుంటూ ఉంటారని, నియోజక వర్గంలో వైసీపీ ఫ్లెక్సీలు తొలగిం చడం మరియు మీటింగులను అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని హెచ్చరిం చారు. నియోజ కవర్గంలో వైసీపీకి ఉన్న ప్రజాదరణ చూసి టిడిపి భయపడు తుందని ఎద్దేవా చేశారు. ఈ నెల 4వ తేదీ జరిగిన వెన్నుపోటు దినానికి వచ్చిన ప్రజాధరణ చూసి నియోజకవర్గం లోని టిడిపి శ్రేణులు భయానికి గురయ్యారన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చకుండా అన్ని ఇచ్చేసామని చంద్రబాబు నాయుడు చెప్పడం విడ్డూరమ న్నారు. చంద్రబాబు హయాం లో ఇంటింటికి మద్యం ఏరులై పారుతోంద న్నారు. గత జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పాలన జరిగింది, చంద్రబాబు వచ్చాక కూటమి



పోస్టర్లు విడుదల చేస్తున్నదృశ్యం.

నాయకులు దోచుకు దాచుకో అనే విధంగా పాలన సాగుతోందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతుందన్నారు. వైయస్ ఆర్సీపీ శ్రేణులు కేసులకు జైళ్లకు భయపడే వ్యక్తులు కాదన్నారు. పాలన అంటే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని చూసి చంద్రబాబు నాయుడు నేర్చుకో వాలని హితవు పలికారు.రాష్ట్రంలో ఆడవారిపై జరుగుతున్న అఘాయి త్యాలపై ఎవరు మాట్లాడకుండా వైసీపీ సమావేశాలను అడ్డుకోవడం వాటిపై బురద చల్లడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన జరగకుండా రెడ్ బుక్ పాలన సాగుతుందని అన్నారు. ఏడాది చంద్రబాబు పాలనలో మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైయస్ఆర్సీపీ కార్యకర్తలు విశేషంగా పనిచేయాలని సూచించారు. రానున్న రోజుల్లో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జడ్పీటి సిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాడికి కెనాల్ పూడికతీత పనులు చేపట్టేందుకు చర్యలు చేపడతాం

## యాడికి మండలంలోని పచ్చరమేకలపల్లి వద్ద యాడికి కెనాల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ , తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి

అనంతపురం, జూన్ 16 : (ప్రభాత వార్త బ్యూరో)

యాడికి కెనాల్ పూడికతీత పనులు చేపట్టేందుకు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం యాడికి మండలంలోని పచ్చరమేకలపల్లి వద్ద యాడికి కెనాల్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, తదితరులు పరిశీలించారు.

ఈ సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ క్రిష్టిపాడు రెగ్యులేటర్ నుంచి వచ్చే యాడికి కెనాల్ లో పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని కోరారు. ఇప్పటికే సొం త నిధులతో కొన్ని పనులు చేశామని, మిగిలిన పనులు చేపట్టాలని కోరా రు. దీనివల్ల భూగర్భజాలలు పెరుగుతాయని ప్రజలు కోరారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి సంవత్సరం యాడికి కెనాల్ ద్వారా నీరు అందించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాడికి కెనాల్ పూడికతీత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మ్యాప్ ద్వారా యాడికి మండలంలో కెనాల్ కింద ఏఏ గ్రామాలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, ఏఈలు పెన్నారెడ్డి, శివశంకరప్ప, ప్రజలు పాల్గొన్నారు...

# తల్లికి వందనం తో విషం కక్కుతున్న వైసీపీ నేతలు : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల జూన్ 16 ప్రభాతవార్త

తల్లికి వందనంతో వైసీపీ నేతలు విషం కక్కుతున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమె టిడిపి నేతలు కలిసి పత్రికా సమావేశంలో మాట్లాడు తూ రాష్ట్రంలో ని ప్రతితల్లి సంతోషంగా ఉండాలని ఎంతమంది పిల్లలు ఉన్న అంతమందికి తల్లికి వందనం ఇస్తుంటే వైసీపీ నేతలు ఓర్వలేకున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 42 లక్షల మంది కి ఇస్తే, కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది కి ఇవ్వడం జరిగిందిన్నారు.నేడు విద్యార్థుల ముఖాలు చిరునవ్వుతో వెలుగుతుంటే, వైసీపీ నేతలు ఏడుస్తూ, చవకబారు మాటలు మాట్లాడటం తగదు. దాదాపు 8,700 కోట్ల రూపాయలు తల్లికి వందనం ద్వారా తల్లులకు అందించారు. పిల్లలందరకి ఇస్తామని జగన్ ఒక బిడ్డ కు ఇచ్చి, తల్లులకు మోసం చేశారుఅని.పారదర్శకత కు పెద్దపీట వేస్తూ,



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

ప్రతి విద్యార్థి కి లబ్ది చేకూరుస్తుంటే, విషపు ప్రచారం చేస్తున్నారు.నేడు పాఠ శాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాలోకి నగదు జమ య్యాయంటే విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు.

# ఘనంగా నిస్సి ప్రార్థన మందిరము మొదటి వార్షికోత్సవ వేడుకలు

గుంతకల్లు, జూన్ 16 ప్రభాతవార్త

స్థానిక 24వ వార్డు ఇందిరానగర్‌లోని నిస్సి ప్రార్థన మంది రము మొదటి వార్షికోత్స వ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి విజయవాడకు చెందిన ఏపి డైరెక్టర్ డాక్టర్ బి.వందనకుమార్ హాజరై వాక్యోపదేశం చేశారు. యూదయ గలిలయ సమరయ దేశములందు సం ఘ ము క్షేమాభివృద్ధి చెందుతూ సమాధానము కలిగి ఉండును, ప్రభువు నందు భయము, పరిశుద్ధాత్మ, ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను అని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుసిడబ్ల్యూఎఫ్ కార్యదర్శి సాల్మన్‌రాజు, ఐటిసి బైబిల్ కళాశాల హెడ్ మంత్స్, నిస్సి ప్రార్థన మందిర కాపరి రాజా పావెల్, సంఘ సభ్యులు ప్రదీప్, హనుక్, యేసు రత్నం, ఇసాక్, విజయరావు, టి.విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.




వాక్యోపదేశం చేస్తున్న డాక్టర్ బి.వందనకుమార్



హాజరైన విశ్వాసులు, సంఘ సభ్యులు

# అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్

పుట్టపర్తి(కలెక్టరేట్) ,జూన్ 16 , ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ సమస్యలు పరి ష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను అర్జీదా రుడు సంతృప్తిచెందేలా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరే ట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు హాల్లో జిల్లా నలు మూ లల నుండి విచ్చేసిన ప్రజల సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్‌తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కు మార్, డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయ ణ, ఆర్డీవో సువర్ణలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ మాట్లాడుతూ, ప్రజల ఫిర్యాదు లపై క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడు వులోపు తప్పనిస రిగా పరిష్క రించాలన్నారు. పెండింగ్ బి యాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెని ంగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్క రించాలన్నారు. రెవెన్యూ డివిజన్లో వారీగా పుట్టపర్తి 87, పెనుకొండ66, ధర్మ వరం51, మరియు కదిరి 38 విన తులు మొత్తం 242 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధి కారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

# చెత్త సేకరణ.. ప్లాస్టిక్ నివారణ పక్కాగా ఉండాలి - కమిషనర్ బాలస్వామి

అనంతపురం, జూన్ 16, ప్రభాతవార్త

ఇంటింటి చెత్త సేకరణ, ప్లాస్టిక్ నివారణ నిరంతర ప్రక్రియ పక్కాగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి అధికారులను ఆదేశిం చారు. సాధారణ పర్యవేక్షణలో భాగంగా సోమవారం పారిశుద్ధ పనులను పర్యవేక్షిస్తూ ప్లాస్టిక్ నివారణపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా పాతూరులోని మటన్ మార్కెట్‌ను పర్యవేక్షించి వ్యాపారస్తులందరికీ చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని, ప్లాస్టిక్‌ను వినియోగించకూడదని ఆయన సూచించారు. అనంతరం పాతూరులోనే అన్నా క్యాంటిన్‌లో అల్పా హార పంపిణీని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మటన్ మార్కెట్ లో వ్యాపారస్తులతో మాట్లాడుతున్న కమిషనర్ బాలస్వామి